# నకిలీ డెత్ సర్టిఫికెట్ తో... రూ. 5 లక్షల భీమా పొందారు



మెదక్, ( 2024 డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : ఒక ఘటన మరవక ముందే మరొకటి.... బ్రతికున్న భర్త చనిపోయినట్లుగా డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. వారి పేరిట ఉన్న బీమా సొమ్ము కాజేశారు. వివరాల్లోకి వెళితే హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన లెంక మల్లేశం(తండ్రి పోచయ్య) చనిపోక ముందే చనిపోయినట్లు తప్పుడు మరణ ధృవీకరణ పత్రాలు సృష్టించి రైతు భీమ లబ్ధి పొందారు. కావున నామిని లెంక పద్మ(భర్త మల్లేశం) పైన ఏ ఈ ఓ స్వాతి స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# పారదర్శకంగా సర్వే జరగాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, ( 2024 డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీ లోని దాయర వీధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వే ప్రక్రియ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుతూ..ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు..సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన దృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు. లబ్దిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబందించిన చిత్రాలను యాప్ లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కాదు కేవలం నూకలు లభ్యం



మెదక్, ( 2024 డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఈనెల 9 న గ్రామంలోని 1-77 ఇంటిలో రేషన్ బియ్యం ఉన్నాయన్న సమాచారంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా ఇంటి యజమాని లేకపోవడంతో ఇంటిని సీజ్ చేసిన విషయం తెలిసింది. మంగళవారం విజిలెన్స్ డిప్యూటీ తాహసిల్దార్ రాజేశ్వరి, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐలు ప్రీతి, ఇమాద్ ఆధ్వర్యంలో సీజ్ చేసినటువంటి ఇంటిలో తనిఖీలు నిర్వహించగా 15 ప్లాస్టిక్ బ్యాగ్ లో నూకలు లభించాయని అందులో 30 కేజీల మిక్సిడ్ రైస్ ఉన్నాయన్నారు. వీటిని సివిల్ సప్లై అధికారులకు పంపించడం జరుగుతుందని తదుపరి విచారణ నిమిత్తం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, తాహసిల్దార్ స్టాప్ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్

మెదక్, ( 2024 డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : గ్రామీణ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉదయకుమార్, జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, డీఎఫ్ఓ జోజి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు సీఎం కప్ గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించామని. మన జిల్లా నుండి, రాష్ట్రస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు, పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ , మండల స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం జిల్లా స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్యా వైద్యం తో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా పాఠశాలలు క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కవులు కళాకారులతోపాటు క్రీడాకారులకు కూడా సముచిత స్థానం కల్పించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయిలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం వస్తుందని మెదక్ జిల్లా పేరును క్రీడలలో ప్రథమ స్థానంలో నిలపాలని, ఆకాంక్షించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని క్రీడాకారులు ఎవరు ఓడిపోయామని నిరుత్సాహపడకుండా క్రీడలలో పాల్గొన్నందుకు ప్రతిభకు పరీక్షగా భావించాలని, క్రీడలు శారీరక మానసిక ధృఢత్వానికి ఎంతో దోహదపడతాయని దైనందిక జీవితంలో వ్యాయామంపై శ్రద్ధ వహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతిభావంతమైన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వాలీబాల్ క్రీడలలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 14 టీంలు, కబడ్డీ క్రీడలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 24 టీంలు పోటీల్లో పాల్గొంటున్నారని కలెక్టర్ వివరించారు. క్రీడలలో పాల్గొనే వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వాలీబాల్ క్రీడను జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడీల సంఘం సెక్రెటరీ శ్రీనివాసరావు, పీడీలు శ్రీధర్ రెడ్డి ,మాధవరెడ్డి, రమేష్, రాజేందర్, సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆలయానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి) అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధానంలో గత సంవత్సరం ఇచ్చిన హామీలతో పాటు ప్రస్తుతం ఇస్తున్న అన్ని హామీలను అమలు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు మంగళవారం అయ్యప్ప స్వామి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న మహా పడిపూజ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి వస్తాను రాను అనుకున్న రోజులలోనే ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు గురుస్వాముల ఆశీర్వాదంతో ఎన్నికలలో పోటీ చేసే విజయం సాధించడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకు మళ్ళీ మహా పడిపూజ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని వివరించారు. అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న స్వామి ఆశీర్వాదం తీసుకునేందుకు పూజా కార్యక్రమాలలో హాజరు కావడం జరిగిందని ఆలయ అభివృద్ధికి అన్ని వసతులు కల్పిస్తానని అన్నారు. కొన్ని హామీలను నెరవేర్చడం జరిగిందని రహదారి నిర్మాణం మాత్రం పెండింగ్లో ఉందని వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు భోజనశాల ఏర్పాటుతోపాటు భక్తులకు అన్ని వసతులు కల్పించే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ పూజా కార్యక్రమంలో గురుస్వామితో పాటు వందలాది మంది అయ్యప్పలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# వరి నారును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



మెదక్, ( 2024 డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : హవేలి ఘనపూర్ మండలం భూపతి పూర్ గ్రామం లో మంగళవారం వరి నారు మడులను మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... యాసంగిలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన నారు సరిగ్గా ఎదగదు కావున రైతులు నారుమడిలో యాజమాన్య పద్ధతులు మెలుకువలను పాటించాలన్నారు. దమ్ములో రెండు కిలోల భాస్వరాన్ని వేసుకోవాలని సూచించారు.

# ఊబకాయానికి స్వస్తి పలకండి

**- బారియాట్రిక్ శస్త్రచికిత్సతో ఉపశమనం**

**- అమికస్ స్పెషాలిటీ క్లినిక్ సీనియర్ లాపరోస్కోపిక్, బారియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణు గోపాల్ పరీక్**

హైదరాబాద్, డిసెంబర్ 17, 2024: ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన అనారోగ్య సమస్యగా ఊబకాయం మారిందని అమికస్ స్పెషాలిటీ క్లినిక్ (హైదరాబాద్) సీనియర్ లాపరోస్కోపిక్, బారియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణు గోపాల్ పరీక్ తెలిపారు. అధిక బరువు (ఒబెసిటీ) అనేది శరీరంలో అధిక కొవ్వు కారణంగా కలిగే పరిస్థితి అన్నారు. ఇది కేవలం దేహ సౌందర్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, గుండె, మధుమేహం, అధిక రక్తపోటు, కొన్ని రకాల కాన్సర్ ప్రమాదాన్ని పెంచనుందని తెలిపారు. ఒబెసిటీకి కారణాలు బహుముఖంగా ఉన్నాయన్నారు. జన్యుపరమైన అంశాలు, సరైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం కారణాలుగా చెప్పవచ్చన్నారు. మానసిక ఒత్తిడి, భావోద్వేగాల కారణంగా వచ్చే ఆహారపు అలవాట్లు, హార్మోన్ల అసమతుల్యతలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఆహారం, వ్యాయామం, ప్రవర్తనలో మార్పులు కొంతమందికి ప్రభావవంతంగా ఉంటాయన్నారు. తీవ్రమైన స్థూలకాయంతో ఉన్న వారికి ఇవేమీ సరిపోవన్నారు. అప్పుడు బారియాట్రిక్ శస్త్రచికిత్స ఒక పరిష్కారంగా చెప్పవచ్చన్నారు. బారియాట్రిక్ శస్త్రచికిత్సతో జీర్ణక్రియ వ్యవస్థను మార్చి, ఆహారం తీసుకునే పరిమాణాన్ని తగ్గిస్తారని తెలిపారు. ఇది బరువు తగ్గడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ విధానం వల్ల టైప్ 2 మధుమేహం వంటి స్థూలకాయానికి సంబంధించిన అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. బారియాట్రిక్ శస్త్రచికిత్స ప్రయోజనాల్లో ప్రధానంగా టైప్ 2 మధుమేహంపై దీని ప్రభావం అన్నారు. బరువు తగ్గక ముందే.. శస్త్రచికిత్స తర్వాత కొన్ని రోజులు లేదా వారాల్లోనే మధుమేహం రిమిషన్ జరగడం అనేక అధ్యయనాల్లో తేలిందని తెలిపారు. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే మెటబాలిక్ మార్పుల కారణంగా జరుగుతుందని పేర్కొన్నారు.



ఈ శస్త్రచికిత్స కేవలం బరువు తగ్గించడమే కాకుండా జీవనశైలిని పూర్తిగా మారుస్తుందన్నారు. రోగులు జీవన నాణ్యత, మానసిక ఆరోగ్యంలో మెరుగుదల ఉంటుందన్నారు. రక్తపోటు, నిద్ర సమస్యలు, మోకాళ్ల నొప్పులు వంటి వ్యాధులు తగ్గడంతో దీర్ఘకాలిక ఆరోగ్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఇది వ్యక్తులకు చురుకైన, ఆరోగ్యవంతమైన జీవనశైలికి అవకాశం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఒక రోగి అనుభవాన్ని చెప్పాలనుకుంటున్నారు. ఎందుకంటే, నా సలహాతో ఆయన జీవితం మారిందన్నారు. ఇప్పుడు ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్న ఆయన గురించి.. 'ఆయన వయస్సు 64 సంవత్సరాలు, అనేక సంవత్సరాలుగా ఊబకాయం, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఆహార నియమాలు, మందులతో చేసిన అనేక ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. దీంతో బరువు తగ్గలేకపోయారు. నా సలహాతో ఆయన స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఇప్పుడు ఆయన 50 కిలోలు బరువు తగ్గి, అనుబంధ వ్యాధుల నుంచి విముక్తి పొందారు' అని తెలిపారు. జీవనానికి రెండో అవకాశం వచ్చినందుకు రోగి ఎంతో సంతోష పడ్డారన్నారు. ఊబకాయం, అనారోగ్య సమస్యలు జీవితాన్ని ప్రభావితం చేస్తుంటే, దీర్ఘకాలిక పరిష్కారాన్ని పరిశీలించడానికి ఇది సరైన సమయం అన్నారు. అర్హత కలిగిన బారియాట్రిక్ శస్త్రచికిత్స నిపుణులను సంప్రదించి శస్త్రచికిత్స విషయంపై చర్చించాలన్నారు. ఊబకాయం నుంచి విముక్తి పొందడం అంటే కేవలం ఎక్కువ కాలం జీవించడమే కాదని, మంచి జీవితం గడపడం కూడా అన్నారు.

# రఘునాథపురం ను మండలం గా ప్రకటించాలని అసెంబ్లీలో కోరిన బీర్ల ఐలయ్య.




యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. అందుకు సంబంధించిన పూర్తి అర్హతలు రఘునాథపురంకు ఉన్నాయని, సంవత్సరంకు పైగా రఘునాథపురం తో పాటు 12 గ్రామాల ప్రజలు రిలే దీక్షలు నిర్వహించారని, గతంలో రఘునాథపురం ను మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో బీర్ల ఐలయ్య రఘునాథపురం మండలం పై ప్రస్తావన చేయడంతో రఘునాథపురం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# రఘునాథపురం ను మండలం గా ప్రకటించాలని అసెంబ్లీలో కోరిన బీర్ల ఐలయ్య .

యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. అందుకు సంబంధించిన పూర్తి అర్హతలు రఘునాథపురంకు ఉన్నాయని, సంవత్సరంకు పైగా రఘునాథపురం తో పాటు 12 గ్రామాల ప్రజలు రిలే దీక్షలు నిర్వహించారని, గతంలో రఘునాథపురం ను మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో బీర్ల ఐలయ్య రఘునాథపురం మండలం పై ప్రస్తావన చేయడంతో రఘునాథపురం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



# శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా...పాదూరి శంకర్ రెడ్డి



తుంగతుర్తి, శాలిగౌరారం, డిసెంబర్ 17, (వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిత్తలూరు గ్రామానికి చెందిన పాదూరి శంకర్ రెడ్డి నియామకం.తన ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, డిసెంబరు 17 (వుదయం ప్రతినిధి)ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చెర్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 8.10 లక్షల రూపాయల ఎస్.డి.ఎఫ్. %డ% జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అదనపు తరగతి గది నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో కార్యచరణ ప్రకారం ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీల ప్రకారం నూతన మెను అమలు చేయాలని, పోషక విలువలు గల ఆహారాన్ని సకాలంలో విద్యార్థులకు అందిస్తూ వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సకాలంలో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలకు మేయర్ కు ఆహ్వానం...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్స్ క్రైస్తవ మత సభ్యులు.మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 20న వారి ఆధ్వర్యంలో నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది అరెస్టు.

యాదాద్రి భువనగిరి/రాజాపేట డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : ఛలో హైదరాబాద్ మహా ధర్నాచేస్తున్న సందర్భంగా రాజపేట పోలీస్ స్టేషన్ కు మంగళవారం అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను తరలించారు. అరెస్టు అధ్యక్షులు మొర్రి యాకయ్య, మా దోతు వసంత,మర్మముల రవీందర్, ఎడ్ల రాము, ఎడ్ల లక్ష్మణ్,కోయ కనకయ్య,పెద్దోల్లా వరలక్ష్మి,కొమ్ము రేణుక, మాచర్ల రాజయ్య అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి

### ఆకస్మిక సందర్శన.....

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్న సత్యనారాయణ.

### నిర్వహణ పట్ల ఎంఈఓ చందా రమేష్ ను అభినందించిన డీఈవో...

యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రఘునాథపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అకస్మికముగా సందర్శించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వారిని మన పిల్లలుగా భావించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశీలించి వారికి తగిన సూచనలు ఇచ్చారు.



అనంతరము మధ్యాహ్న భోజనం ను పరిశీలించి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ పట్ల ఎంఈఓ చందా రమేష్ ను డిఇఓ ప్రత్యేకంగా అభినందించారు.

వీరి వెంట అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ , మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# నమిలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన.



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం నెమిల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మంగళవారం కొనసాగించారు. ఈ సర్వేలో సర్వే అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ జమీల్, కారోబార్ యాకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మ హరినాథ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో రైతులకు అవగాహన కల్పించిన ఏవో పద్మజ.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం రేని కుంట గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిని పద్మజ మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి పంట, విత్తనాలు, కలుపు యాజమాన్యం, బయో ఫెర్టిలైజర్ వల్ల కలిగే లాభాలను వివరించారు. రైతులను అనుమానాలను నివృత్తి చేశారు.

# రైతులపై పాశవికంగా దాడులకు పాల్పడుతూ బేడీలు వేసిన ఈ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించు : బిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్.

యాదాద్రి భువనగిరి/ రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి:లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించమని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రాజాపేట మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గత పాలకుల హయాంలో బీడు భూములుగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల దిగుబడిని సృష్టించిన మహనీయులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే.... తమ అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగ మార్చిన ఘనత నేటి పాలకుల దన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజా పాలనా అని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నా రేవంత్ రెడ్డికి త్వరలోనే రైతులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాతల కాలం నుండి వచ్చిన భూములను అప్పనంగా ప్రభుత్వానికి ఇవ్వలేము అని కరాకండిగా రైతులు చెప్పిన వినిపించుకోకుండా బలవంతంగా భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తెలంగాణ సమాజమంతా కలసిబొంద పెట్టడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, గుంటి మధుసుధన్ రెడ్డి, ఎర్ర గోకులజస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, బిళ్ళకుదురు రాజు, భోగ హరినాథ్, గొడుగు రాజు,చింతలకోటయ్య, పాండవుల బిక్షపతి, ఎర గోకుల కృష్ణ చింతల దాసు, చింతల రాజు, వరిమడ్ల బాలకృష్ణ, కరే కనకయ్య రాగిర్ కుమారు గౌడ్, భీమనపల్లి మనోహర్, వైకుంఠం, యామ జగదీష్,, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

అలంపూర్ డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) అయిజ: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అలంపూర్ నియోజకవర్గ అయిజ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి లగచర్ల రైతులను జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో బిఆర్ ఎస్. పార్టీ ఆధ్వర్యంలో వినతివత్రంను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ రైతులు జైల్లో ఉన్న పట్టించుకోవా,తెలంగాణలో లాఠీ రాజ్యం లూటీ రాజ్యం నడుస్తుంది అని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించినందుకు నిరసనగా, వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతన్న చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరంకుశ, అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పై తిట్లు-దేవుళ్ళ మీద ఓట్టులు -హామీలకు తూట్లు తప్ప ఆయన చేసింది ఏమీ లేదు రాష్ట్రానికి అని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాలికి వదిలేసినాడు, ఇప్పటికే 53 మంది విద్యార్థులను పొట్టను పెట్టుకున్న దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.అరాచక, దుర్మార్గ, నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజక వర్గం లోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు జమాలుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, బీందాస్, నాగేంద్ర మరియు బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ అధ్యక్షుడు మాల వీరేష్, మాజీ అధ్యక్షుడు కురువ వీరేష్ ఉపాధ్యక్షుడు బైనపల్లి మైబు, రాజు, రంగన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సోదరుడి వాటా కోసమే రహస్యంగా భూములు రిజిస్ట్రేషన్ చేశారా.?

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి) మంత్రి సోదరుడి వాటా కోసమే అటవీ ప్రాంతమైన పలిమెల రైతుల భూములను సిమెంట్ కంపెనీ కి రహస్యంగా రిజిస్ట్రేషన్ చేశారా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించిన ఆయన అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు మంత్రి అనుచరులైన కొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి మంత్రి అప్పుడు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథనిలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన ఆరోపించారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన ఓ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారు అని. ప్రతిగా సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి అప్పుడు విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని ఆరోపించారు.ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు మేల్కొని మంత్రి నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతుల పొలాల్లోకి ఎవరినీ అడుగు పెట్టనిచ్చేది లేదని, భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతభాయ్, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

గద్వాల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పరిశీలించారు. మంగళవారం గద్వాల్ మండలంలోని పూడూర్ శివారులోని సర్వే నంబర్ 368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ యొక్క లోకేషన్ మ్యాప్‌ను పరిశీలించి, అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. కోర్టు నిర్మాణానికి సంబంధించిన రెండు వర్గాల న్యాయవాదుల నుంచి సమస్యలు విన్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం, గద్వాల-కర్నూల్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని కూడా పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మంచి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను పరిశీలించి, ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా ఉంచుకుని, కోర్టు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఇరు వర్గాల బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# షి టీం, భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన



వరంగల్, డిసెంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ లో పోలీస్ డిపార్ట్మెంట్ నుండి షి టీం, భరోసా కేంద్రం నుండి వచ్చేసిన సిబ్బంది ఆశా కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ సిఐ గోపి మాట్లాడుతూ షీ టీం లక్ష్యాలు వరంగల్ జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నామని ఎవరైనా 18 సంవత్సరాల పైబడిన స్త్రీలకు ఉద్యోగంలో, వ్యాపారంలో, గృహములో, వివిధ సందడి కార్యక్రమాల్లో ఎలాంటి అరాస్మెంట్ జరిగినా వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నేటి వరకు 250 మంది కేసులను పెట్టినామని తెలిపారు. స్త్రీలు వరంగల్ బిడ్డలు కాబట్టి ధైర్యంగా ప్రతి సమస్యను మా ముందుకు తీసుకువస్తే వారి పేరు ఎవరికి తెలువకుండా తప్పు చేసిన వారికి శిక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. అనంతరం భరోసా సెంటర్ సపోర్టింగ్ స్టాఫ్ రజిత మాట్లాడుతూ ఉదయము 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేవలందిస్తున్నామని పోక్స్ లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షిస్తున్నామని పిల్లలకు వారి బంధుమిత్రుల నుండి సంభవించే ప్రమాదాలను తల్లిదండ్రులు నిర్భయంగా ముందుకు వచ్చి చెప్పినట్లయితే నిజ నిర్ధారణ తేలితే వారి పైన సెక్షన్ 161 మరియు 164 సి ఆర్ పి సి కింద వాంగ్మూలం నమోదు చేసి వారికి తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. వారికి ఉచిత న్యాయ సహాయము, కౌన్సిలింగ్, విద్య ,వైద్య పరీక్షలు సేవలందిస్తామని తెలిపినారు. షీ టీం నుండి విచ్చేసిన ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ స్త్రీలు మానసికంగా, శారీరకంగా బలవంతులు వారు నిరూపించుకోకపోవడం వలన వివిధ వ్యక్తుల నుండి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. స్త్రీలు ముందు వరుసలో ఉండి వారి సమస్యలను వారు పరిష్కరించుకోకుంటే సమాజంలో వివిధ రకాలైన సమస్యలు అనుభవించవలసి ఉంటుందని తెలిపారు. స్త్రీలు ఎలాంటి సమస్య అయినా పోలీసుల సహాయంతో వారి వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలు ఉన్నతమైన విలువలతో జీవించాలంటే సమస్యను సమస్యగా భావించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం ద్వారా భరోసా ద్వారా సహాయం పొందాలని కోరారు. డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి మాట్లాడుతూ సమాజంలోని సమస్యలకు ప్రధాన కారణము సెల్ ఫోన్లు అని తెలిపినారు. మానసిక శారీరక దృఢత్వంతో ఉన్నట్లయితే అందరూ ప్రతి సమస్యను స్వతహాగా పరిష్కరించుకోవచ్చని తెలుపుతూ, వీలుకాకుంటే పోలీసుల సహాయంతో పరిష్కరించుకోవాలని కోరారు .
ఈ కార్యక్రమంలో గోపి సిఐ మట్టేవాడ, షీ టీం ఎస్సైలు విద్యాసాగర్, విటల్, వంశీకృష్ణ ,భరోసా కౌన్సిలర్ సుమలత, సపోర్టింగ్ స్టాఫ్ రజిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.సుహాసిని



హనుమకొండ, డిసెంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(స్వయం ప్రతిపత్తి) హనుమకొండ నూతన ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ డా . జి.సుహాసిని నేడు బాధ్యతలు స్వీకరించారు. పింగిళి కళాశాలలో జువాలజీ విభాగాధిపతిగా, పరీక్షల విభాగ కంట్రోలర్ గా పనిచేస్తున్న డా . జి.సుహాసిని కి ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలను ఇస్తూ కళాశాల విద్య కమీషనర్ , హైదరాబాద్ నుండి ఉత్తర్వుల జారీచేశారు. ఈ సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా . ఎం.అరుణ ఆధ్వర్యంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది సుహాసిని కి శాలువా, పుష్ప గుచ్చంతో ఘనంగా సన్మానించారు. కళాశాలను అన్ని రకాలుగాఅభివృద్ధి పరచి ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని నూతనంగా ప్రిన్సిపాల్ బాధ్యతలను స్వీకరించిన సుహాసిని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఉపన్యాసక, బోధనేతర సిబ్బంది సుహాసిని కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన సత్కార కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ డా. ఎం.అరుణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు,స్టాఫ్ క్లబ్ సభ్యులు,కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు సుజాత,డా .రాజిరెడ్డి, సారంగపాణి,శ్రీలత, మధు,మమత, రాజేశ్వరి,శ్రీనివాస్,లక్ష్మీకాంతం,రత్నమాల,సువర్ణ,రమేష్ కుమార్,సునీత,ఉదయశ్రీ, లకన్ సింగ్,జ్యోతిర్మయి,కవిత,పద్మ,జ్యోతి,సుభాషిణి,సుమలత,యుగంధర్, మరియు భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా తరగతి గదిలో బోధన జరగాలి

## – జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి)తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధన ప్రవర్తనను బట్టే విద్యార్థుల విద్యా ప్రమాణాలు ముడిపడి ఉంటాయి, డిఇఓ సైన్స్, గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో పట్టు ఉన్నప్పుడే సాంకేతిక ప్రగతి సాధ్యపడుతుందని అందుకు అనుగుణంగానే బయో సైన్స్, ఫిజికల్ సైన్స్, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యాబోధన జరగాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ మరియు టెక్ మహేంద్ర వారు సంయుక్తంగా నిర్వహించిన జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని నవంబర్లో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న సైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో 73 మంది సైన్స్ ఉపాధ్యాయులకు తరగతి గదిలో వినియోగించే సైన్స్ కిట్లు పంపిణీకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ..... సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగ కృత్యంతో బోధిస్తే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఉంటుందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు

సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాసను సైన్స్ అధ్యాపకులే పెంచాలన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయుడి భోధన ప్రవర్తనను బట్టి విద్యార్థుల విద్య ప్రమాణాలు ముడిపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి జీవశాస్త్ర ఫోరం సభ్యులు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఎస్ టి సభ్యులు నాగరాజు కృష్ణారెడ్డి సైన్స్ అకాడమీ సభ్యులు సత్యానంద్ రేవతి అమీర్ మరియు వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



బెల్లంపల్లి, డిసెంబరు17 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని శ్రీ రామ జిన్నింగ్ మిల్, మహేశ్వరి కాట్స్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను మంగళవారం బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకురావాలని రైతులకు భరోసా కల్పించారు. ఆర్డీఓ వెంట తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, నాయబ్ తహశీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ ఏజజోద్దీన్, సిసిఐ అధికారులు ఉన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాలు పోటీలకు సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



హనుమకొండ, డిసెంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : జమ్ము కాశ్మీర్ లో ఈనెల 20 నుండి 24 వరకు జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు హనుమకొండ సిటీకి చెందిన సెయింట్ పీటర్స్ సెంట్రల్ స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థిని పోలేపాక విరి ఎంపికైంది సెప్టెంబర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు మత్యాస్ రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి, పి ఈ టి సాగర్, కోచ్ వినయ్ విద్యార్థిని పోలేపాక విరి ని అభినందించారు.

# మహీంద్రా విశ్వవిద్యాలయంలో 'స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్' ప్రారంభం

## – అందుబాటులోకి కలినరీ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్లో బీఎస్సీ (హానర్స్) కోర్సు
## – మొదటి బ్యాచ్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో..






హైదరాబాద్ డిసెంబర్ 17, 2024: మహీంద్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్' ప్రారంభమైంది. ఈ స్కూల్లో కలినరీ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్లో బీఎస్సీ (హానర్స్) కోర్సును అందుబాటులోకి తెచ్చింది. ఆధునిక హాస్పిటాలిటీ రంగంలో ప్రత్యేక నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ కోర్సు రూపొందించబడింది. సంప్రదాయ నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికత కలయికతో గ్లోబల్ ప్రొఫెషనల్స్ను తీర్చిదిద్దడానికి ఈ కోర్సు దోహదపడనుంది. 60 సీట్లతో మొదటి బ్యాచ్ 2025 ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అడ్మిషన్లు జనవరిలో ప్రారంభం కానున్నాయి. 80 శాతం స్కోర్తో ఏదైనా బోర్డు నుంచి 10ం2 తర్వాత విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎన్సీహెచ్ఎంసీటీ, జేఈఈ ప్రవేశ పరీక్ష స్కోర్ ద్వారా లేదా మహీంద్రా యూనివర్శిటీ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ఎంట్రన్స్ టెస్ట్–2025 (ఎంయూహెచ్ఈటీ 2025)కి అర్హత సాధించడం ద్వారా ప్రవేశాన్ని పొందవచ్చు. విద్యార్థులు దరఖాస్తులను www.mahindrauniversity.edu.in లో చేసుకోవచ్చు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులూ మేదూరి మాట్లాడుతూ ఈ స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మా అత్యాధునిక ప్రోగ్రామ్ల పోర్ట్ఫోలియోకు ఒక అద్భుతమైన జోడింపు అన్నారు. ఈ స్కూల్ విద్యార్థులకు మారుతున్న తాజా ట్రెండ్స్, టెక్నాలజీపై ప్రావీణ్యం కలిగించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రసిద్ధ ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులు మాస్టర్ క్లాసులు, ఇంటరాక్టివ్ వర్క్షాప్లు, వాస్తవిక అనుభవంతో అత్యుత్తమ విద్యను పొందుతారన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ డీన్ చెఫ్ కే తిరుజ్ఞానసంబంతం మాట్లాడుతూ ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, వ్యూహాత్మక ఆలోచన శక్తితో కూడిన సమగ్ర నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులలో కలినరీ నైపుణ్యాలు మాత్రమే కాకుండా నాయకత్వం, వ్యాపారాత్మక ఆలోచన, స్థిరమైన అభ్యాసాలను పెంపొందించేలా ఉంటుందన్నారు.

స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. వీటిలో వర్జీనియా టెక్, యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్లోని కాన్రాడ్ ఎన్. హిల్టన్ కాలేజ్ ఆఫ్ గ్లోబల్ హాస్పిటాలిటీ లీడర్షిప్, స్విస్ హోటల్ మేనేజ్మెంట్ స్కూల్, సెసార్ రిట్జ్ కాలేజెస్, కలినరీ ఆర్ట్స్ అకాడమీ, స్విట్జర్లాండ్ ప్రముఖంగా ఉన్నాయి. మహీంద్రా హాలిడేస్, క్లబ్ మహీంద్రా వంటి దేశంలోని అత్యంత ప్రఖ్యాత హాస్పిటాలిటీ బ్రాండ్లతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఇవి విద్యార్థులకు పరిశ్రమపై అవగాహన, ప్రత్యక్ష శిక్షణ అందిస్తాయి. భారతదేశ హాస్పిటాలిటీ, కలినరీ రంగం సంవత్సరానికి సుమారు 250 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సాధిస్తుంది. ఇది దేశ జీడీపీలో 7.5 శాతం వాటాను కలిగి ఉంది. దేశ, విదేశీ టూరిజం వల్ల ఈ పరిశ్రమ 2033 నాటికి పది మిలియన్లకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించనుంది. ఈ రంగం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ, ఉద్యోగావకాశాలు, వ్యాపారాత్మక అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది.

# కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించండి

ఆందోల్, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. చలో ఇందిరా పార్క్ ముట్టడి వద్దకు ధర్నాకు వెళుతుండగా తమను అరెస్టు చేయడం సరికాదంటూ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడు నరసింహ అన్నారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, కారోబార్ పెండింగ్ బిల్లును చెల్లించాలని అయన డిమాండ్ చేశారు.

# ఆజంజాహి మిల్లు కార్మికుల భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

## ఆక్రమణకు గురైన స్థలాన్ని సందర్శించిన ఎంసిపిఐ(యు) ప్రతినిధి బృందం



వరంగల్ (వుదయం ప్రతినిధి) డిసెంబరు17 : ఆజంజాయి మిల్లు కార్మికులు కష్టపడి కొని కాపాడుకున్న విలువైన స్థలం చట్ట పరిధిలో ఉండగానే అధికార పార్టీ అండదండలతో భూకబ్జాకు పాల్పడి నిర్మాణాలకు శంకుస్థాపన చేపట్టడం అన్యాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం అజాంజాయి మిల్లు కార్మికుల స్థలంలో అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాన్ని చేపట్టిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పెద్ధారపు రమేష్ మాట్లాడుతూ

మిల్లు కార్మికులు చట్టపరంగా కొనుగోలు చేసి భూమిలో చేపట్టిన పనులను తక్షణమే నిలిపివేసి భూ కబ్జాదారులపై అలాగే వారికి అండగా నిలిచిన అధికార పార్టీ నాయకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆజంజాహి మిల్లు కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసల గూర్చి తలా కొంత తమ కష్టార్జితంతో డబ్బులను కూడబెట్టుకుని తమ భవిష్యత్తు కోసం స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆజంజాహి మిల్లు మూతపడి ఉపాధి కోల్పోయిన పరిస్థితుల్లో తమ కుటుంబానికి అట్టి స్థలం తమకు ఎంతో భవిష్యత్తు నిస్తుందని ఆశతో ఉన్నారని కానీ అట్టి స్థలంపై కన్ను వేసిన భూ కబ్జా దారులు మేక వన్నె పులిలాగా కార్మికుల స్థలాన్ని కాజేయడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ పార్టీలో అండదండలతో ఆక్రమించుకొని నిర్మాణాన్ని చేపడుతున్నారని అట్టి భూమి పూజ ను అధికార పార్టీ నేత చేయడం ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఉందదన్నారు. కార్మికుల శక్తిని తక్కువ అంచనా వేసి మేము ఏం చేసినా చెల్లుతుందిలే అనే అహంకారంతో ముందుకు వెళితే తగిన గుణపాఠం తప్పదని బాధితులకు అండగా వామపక్ష పార్టీలు ప్రజాస్వామికవాదులు ప్రజా సంఘాలు ప్రజలు పోరాడుతారన్నారు. ఇప్పటికైనా అట్టి స్థలంలో నిర్మాణం చేపట్టకుండా కాజేయాలన్నారు. భూకబ్జాకు పాల్పడిని వ్యాపారిని కఠినంగా శిక్షించి కార్మికుల పక్షాన ప్రభుత్వ యంత్రాంగం నిలబడాలని అధికార పార్టీ నాయకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నగర నాయకులు ఎగ్గెని మల్లికార్జున్ ఐతమ్ నాగేష్ అప్పనపురి నర్సన్న రాయి ఐలయ్య నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.


# సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా తరగతి గదిలో బోధన జరగాలి


– జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్




తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధన ప్రవర్తనను బట్టే విద్యార్థుల విద్యా ప్రమాణాలు ముడిపడి ఉంటాయి, డిఇఓ సైన్స్, గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో పట్టు ఉన్నప్పుడే సాంకేతిక ప్రగతి సాధ్యపడుతుందని అందుకు అనుగుణంగానే బయో సైన్స్, ఫిజికల్ సైన్స్, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యాబోధన జరగాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ మరియు టెక్ మహేంద్ర వారు సంయుక్తంగా నిర్వహించిన జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని నవంబర్లో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న సైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో 73 మంది సైన్స్ ఉపాధ్యాయులకు తరగతి గదిలో వినియోగించే సైన్స్ కిట్లు పంపిణీకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ..... సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగ కృత్యంతో బోధిస్తే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఉంటుందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాసను సైన్స్ అధ్యాపకులే పెంచాలన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయుడి భోధన ప్రవర్తనను బట్టి విద్యార్థుల విద్య ప్రమాణాలు ముడిపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి జీవశాస్త్ర ఫోరం సభ్యులు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఎస్ టి సభ్యులు నాగరాజు కృష్ణారెడ్డి సైన్స్ అకాడమీ సభ్యులు సత్యానంద్ రేవతి అమీర్ మరియు వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# శ్రీ వెంకన్న స్వామి ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి): కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. కొద్ది రోజుల కిందట గ్రామస్థుల కోరిక మేరకు ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి స్వామి దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ఆయన వెంటనే స్పందించారు. రెండు రోజుల్లో కెమెరాలు ఏర్పాటు చేపిస్తామన్న హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేపించారు. ఈ సందర్భంగా సురేందర్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఆలయ సమీపంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని, ఆలయానికి భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేతను కోరిన వెంటనే స్పందించరన్నారు. ఆలయ భద్రతకోసం ఇప్పటి వరకు పాలకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యకపోవడం విచారకరం అన్నారు. ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే ఏర్పాటు చేయించిన శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూబ యకమ్మ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంపై పూలమాలవేసిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి.





ఖానాపురం డిసెంబర్ 17 వుదయం ప్రతినిది. మండలంలోని అశోకనగర్ గ్రామనికీ చెందిన కుమ్మరి సమ్మయ్య(80) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ గౌడ్, గుండ్ల యాకన్న, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత%శీ%, నాయకులు పొనుగోటి ప్రవీణ్, జాడి వెంకటేష్, కర్ల రాజేందర్, ఈసం నరసయ్య, కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంపై పూలమాలవేసిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి.



ఖానాపురం డిసెంబర్ 17 వుదయం ప్రతినిది. మండలంలోని అశోకనగర్ గ్రామనికీ చెందిన కుమ్మరి సమ్మయ్య(80) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ గౌడ్, గుండ్ల యాకన్న, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత%శీ%, నాయకులు పొనుగోటి ప్రవీణ్, జాడి వెంకటేష్, కర్ల రాజేందర్, ఈసం నరసయ్య, కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పల్లె గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన గ్రామ కమిటీ ఏర్పాటు.



పరకాల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ కమిటీలను పునర్ నిర్మాణం చేయడమే ధ్యేయంగా పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామ ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల మండల ఇన్చార్జి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ప్రకటించడం జరిగింది. కామారెడ్డి పల్లె ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హనుమకొండ విజయ్ కుమార్ అధికార ప్రతినిధిగా కోయిల కోకిల శ్రీకాంత్ మాదిగ ఉపాధ్యక్షులుగా కొయ్యడ అఖిల్ మాదిగ తిక్క రాజు మాదిగ ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమార్ మాదిగ కార్యదర్శులుగా ఈర్ల శంకర్ మాదిగ కనకం రాజు మాదిగ కోశాధికారిగా బండారి రాజు మాదిగ సలహాదారుగా బుర్ర రాజయ్య మాదిగ పెండల చంద్రమౌళి మాదిగ శ్రీపతి శ్రీను మాదిగ వంగల లాల్ ప్రసాద్ మాదిగ తిక్క బన్నీ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తిక్క శీను మాదిగ తిక్క శ్రీధర్ మాదిగ విష్ణు మాదిగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మరియు కామారెడ్డి పల్లె గ్రామ రక్త బంధువులు కుల పెద్దలు పాల్గొన్నారు.

# లగచర్ల భాధితులను వెంటనే విడుదల చేయాలి.

## జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే.



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లగచర్ల రైతులపై అక్రమంగానమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిచ్కుంద మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళిత గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డుపైన పడేసే కుట్ర చేస్తుంది అని కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగున వ్యవహరిస్తు రైతులను అక్రమంగా అరెస్టు చేసి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించిన దళిత గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డుపైన పడేసే కుట్ర చేస్తుంది అని కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగున వ్యవహరిస్తున్న తీరుకు ఈ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రావాలని ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరావు దేశాయ్, మండల కార్యదర్శి రాంచందర్ మాజీ జెడ్పిటిసి నల్చర్ రాజు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# నెరవేరనున్న నాలుగు దశాబ్దాల కల

## ప్రభుత్వ విప్ బీర్లకు రఘునాథపురం కృతజ్ఞతలు...



యాదాద్రి భువనగిరి/ రాజపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : నాలుగు దశాబ్దాల కల, సంవత్సరానికి పైగా రిలే దీక్షలు రఘునాథపురం మండల ఏర్పాటు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రస్తావనతో త్వరలో కానుందని మంగళవారం సాయంత్రం రఘునాథపురం వాసులు సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇస్తూ నూతన మండలం ఏర్పాటుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ నుండి నివేదికను తేపించుకొని నూతన మండలం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వారికి తమ గ్రామం తరుపున ధన్యవాదాలు తెలిపారు. రఘునాథపురం గ్రామం నూతన మండలం ఏర్పాటుకు అన్ని విధాలుగా అర్హతలు కలిగియున్నవని ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు స్థలం సౌకర్యం ఉందని, ప్రస్తుతం యస్ సి హాస్టల్ నిరుపయోగంగా ఉందని అందులో తాత్కాలికంగా ప్రభుత్వ ఆఫీస్ లు ఏర్పాటు చేసుకునే విధంగా ఉ ందన్నారు. రఘునాథపురం గ్రామం నూతన మండలం ఏర్పాటు అనేది 40 సం. కల నెరవేరే దశగా ముందుకు తీసుకుపోతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్%డ% బి. శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసారి సితక్క లకు భువనగిరి యం.పి. చమల కిరణ్ కుమార్ రెడ్డి యం.యల్.సి. తీన్మార్ మల్లన్న లకి రఘునాథపురం గ్రామాన్ని నూతన మండల ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# బ్రాహ్మణులను ధన్వంతరి సంస్థ మోసం

## సిసిఎస్ ముందు ధన్వంతరి బాధితుల ఫోరమ్ ఆందోళన



హైదరాబాద్ డిసెంబర్ 17 () : సిసిఎస్ ముందు ధన్వంతరి బాధితుల ఫోరమ్ ఆందోళన చేపట్టింది. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టించుకొని బ్రాహ్మణులను మోసం చేసిన ధన్వంతరి సంస్థ ఎండీ కమలాకర్ శర్మను కఠినంగా శిక్షించాలని ఫోరమ్ కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ డిమాండ్ చేశారు. జనవరి 15 లోగా బాధితులకు చెల్లించిన డబ్బులు ఇవ్వకపోతే సిసిఎస్ ను ముట్టడించడంతో పాటు కమలాకర్ శర్మపై దాడి చేస్తామని హెచ్చరించారు. వాయిదాల పేరుతో కోర్టులలో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు మండిపడ్డారు. పోలీసు అధికారులతో ఎండి కుమ్మక్కయ్యారని ఆరోపణలు చేశారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ధన్వంతరి సంస్థ మోసం చేసిన వారిలో 3 వేల మంది బాధితులు ఉన్నారని, దాదాపు వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు చేశారు. అగ్రిగోల్డ్ కుంభకోణం కన్నా ఉమ్మడి రాష్ట్రంలో ధన్వంతరి పెద్ద కుంభకోణం అని తెలియజేశారు. ఈ ఫౌండేషన్ లో ఐఎస్ఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ లను డైరెక్టర్లుగా నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ధన్వంతరీ ఫౌండేషన్ ని మూసివేయాలని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సంస్థ ఎండి కమలాకర్ రకరకాలుగా మోసాలు చేశారని, పలు కేసులకు అనుమతి ఇవ్వాలని వాళ్లు కోరారు. లేడీ డైరెక్టర్ల బెయిల్ రద్దు చేయడమే కాకుండా సిసిఎస్ నుండి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, లేనిచో జనవరి 15న కమలాకర్ శర్మను రోడ్డు మీదకు లాక్కొచ్చి భౌతిక దాడులకు దిగుతామని బాధితులు హెచ్చరించారు.

# నాడు అంబేద్కర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన వాళ్లే నేడు సుద్దులు చెబుతున్నారు

న్యూఢిల్లీ: త్రివర్ణ పతాకం, అశోక చక్రం, రాజ్యాంగాన్ని ద్వేషించిన వాళ్లు.. నేడు రాజ్యాంగం గురించి పాఠాలు చెబుతున్నారని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ ప్రారంభమైంది. ఈ చర్చలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు.. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో గాంధీ, నెహ్రూ, బిఆర్ అంబేద్కర్ దిష్టిబొమ్మలను ఆర్ఎస్ఎస్ వ్యక్తులు తగలబెట్టారని గుర్తు చేశారు. మనుస్మృతి ఆధారంగా లేదంటూ భారత రాజ్యాంగంతో పాటు త్రివర్ణ పతాకాన్ని సైతం ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించిందని వివరించారు. 2002 జనవరి 26 వరకు జాతీయ జెండానే ఎగురవేయలేదని, తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని ఖర్గే గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి కించపరుస్తున్నదని, ఆ పార్టీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. బిజెపి విభజన సూత్రాన్ని నమ్ముతున్నదని, కానీ ప్రజలకు కావాల్సింది మాత్రం స్వేచ్ఛ, సమానత్వమని చెప్పారు. దేశం కోసం బిజెపి నేతలు ఎప్పుడూ పోరాటం చేయలేదని, అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బిజెపి రాజ్యాంగానికి అనుకూలమా.. వ్యతిరేకమా..? అని ప్రశ్నించారు. జాతీయ జెండాను, రాజ్యాంగాన్ని బిజెపి ఏనాడు గౌరవించలేదని, అలాంటి వాళ్లు ఇప్పుడు రాజ్యాంగం గురించి మాకు పాఠాలు చెబుతుండటం వింతగా ఉందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం బలోపేతానికి గత 11 ఏళ్లలో ప్రధాని మోడీ ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బిజెపి నేతలు అబద్ధాలతో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పెద్ద వాషింగ్ మెషిన్ కొన్నారని, ఆ వాషింగ్ మెషిన్‌లోకి ఎవరు వెళ్లినా పరిశుద్ధమై బయటికి వస్తారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న నాయకులపై అవినీతి ముద్రవేస్తున్నారని, వారు బిజెపిలో చేరగానే నీతిమంతులుగా మారుతారని విమర్శించారు. 'మిమ్మల్ని కేవలం ఒక రాష్ట్రమో, ప్రాంతమో ఓటేయలేదు. మీరు ఇతర ప్రాంతాలపై ప్రతీకారం తీర్చుకోవడం తగదు' అని హితవు పలికారు.

# అమెరికాలో మళ్లీ కాల్పుల మోత ఐదుగురు మృతి

అమెరికా : అగ్రరాజ్యం అమెరికాలోని మళ్లీ కాల్పుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు జరిగాయి. 12వ తరగతి విద్యార్థి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారందరినీ స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితుడు సైతం మఅతుల్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సంబంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటుచేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్‌లు, ఫైరింజన్లు పాఠశాలను మోహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యంలో తుపాకీ నియంత్రణ, పాఠశాలల భద్రత యూఎస్‌లో ప్రధాన రాజకీయ, సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలోని పాఠశాలల్లో కాల్పులు ఘటనలు పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు ఓ నివేదిక తెలిపింది.

# పరస్పర సహకారంతో ముందడుగు

న్యూఢిల్లీ: భారత్ –శ్రీలంకల మధ్య త్వరలో రక్షణ సహకార ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించినట్టు సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భూ జల అధ్యయనంపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, భద్రత, అభివృద్ధికి కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్ ఓ ముఖ్యమైన వేదికగా ఇరుదేశాలు భావిస్తున్నాయని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకెతో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మన నాగరికతతో ముడిపడి ఉన్నాయని అన్నారు. భారత్‌లో పాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా ఇచ్చినపుడు, శ్రీలంకలో కూడా వేడుకలు జరుపుకున్నారని అన్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తన తొలి విదేశీ పర్యటన కోసం భారత్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రెండు దేశాలు భవిష్యత్ దృక్పథాన్ని అనుసరించాయని ప్రధాని ప్రకటించారు. ఆర్థిక సహకారంలో భాగంగా పెట్టుబడి ఆధారితవృద్ధి, కనెక్టివిటీకి ప్రాధాన్యతనిచ్చామని అన్నారు. డిజిటల్, భౌతిక మరియు ఇంధన కనెక్టివిటీ తమ భాగస్వామ్యానికి ముఖ్యమైన మూలస్తంభాలుగా ఉంటాయని తాము నిర్ణయించుకున్నామని అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. సోమవారం ఆయన ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురితో సమావేశమయ్యారు.

# న్యాయవాదుల ఆందోళనకు బీఆర్ఎస్ మద్దతు

దేవరకద్ర, డిసెంబర్ 17(ఎ.ఎం.ఎస్): జిల్లా కేంద్రమైన గద్వాలలో కోర్టు కొత్త భవనం నిర్మాణం కోసం న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారం పార్టీ నాయకులు ర్యాలీగా కోర్టు భవనం వద్దకు చేరుకొని బార్ అసోసియేషన్ కు లేఖను అందజేశారు. కక్షిదారులను దృష్టిలో పెట్టుకొని కోర్టు భవనాన్ని నిర్మించాలన్న ఉద్దేశంతో న్యాయవాదులు చేపట్టిన ఆందోళన సరైనదేనని బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు.

# కందుల ధరల కొరకు మళ్ళీ ఆందోళన చేపట్టిన రైతులు

నారాయణపేట, డిసెంబర్ 17(ఎ.ఎం.ఎస్): కందుల ధర పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నారాయణపేట మార్కెట్ యార్డు కార్యాలయం ముందు రైతులు మళ్ళీ ఆందోళనకు దిగారు. నుండి ఆందోళనలు చేస్తున్న కొనుగోలు దారులు ధరలు పెంచడం లేదని రైతులు అంటున్నారు. క్వింటాలుకు ఏకంగా రెండు వేలు తగ్గించడం రైతులను నిండా ముంచడం అని అన్నారు. కనీసం రూ. 500 పెంచాలని కోరుతున్నారు. ఇందుకు కొనుగోలు దారులు అంగీకరించకపోవడంతో రైతులు మళ్ళీ ఆందోళనకు దిగారు.

# దేశానికి అన్నం పెట్టే రైతన్నల చేతులకు సంకెళ్లు...

**-జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని జగిత్యాల తహసిల్ చౌరస్తాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని అన్నింటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారన్నారు పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తుందన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని అంబేద్కర్ బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నామన్నారు స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఈసారి ఫార్మా విలేజ్ అని మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని మాయమాటలు చెబుతూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా పాశవీకంగా పేద రైతన్నల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన గిరిజన రైతుల పైన చేస్తున్నా అరాచకాలను అణిచివేతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేస్తున్న థర్డ్ డిగ్రీ టార్చర్ ను అంబేద్కర్ దృష్టికి తీసుకొస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైల్లో పెట్టి రైతన్నల చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను పోలీసుల అణచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు లగచర్ల రైతన్నలపై అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్రావు మాచి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్ ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లెం మల్లేశం బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ ఆ వారి శివకేసరిబాబు నాయకులు ఎల్లాల దామోదరావు చిట్ల రమణ వెంకటేశ్వరరావు గంగారెడ్డి హరీష్ సునీతరావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగారెడ్డి భగవాన్ సాయి చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదానికి గురైన ప్రైవేట్ టీచర్ ను పరామర్శ

**-జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి**



ఖానాపురం డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి: మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ టీచర్ పరిటాల సుబ్బారావు అతని కుమారుడు పరిటాల నితిన్ ఇటీవలే కొమ్మాల వద్ద ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన ఇరువురిని జిల్లా అధికార ప్రతినిది తక్కలపల్లి రవీందర్ రావు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోడుకుగంటి మధుసూదన్ రావు, ఆర్టీసీ డ్రైవర్ పరిటాల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ లో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ 6వ వార్డు 126వ బూత్ అధ్యక్షుడు సంపతి మల్లేశం తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రొసిడింగ్ పత్రాలు అందజేత...



-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్

కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 6వ వార్డులో ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా మంజూరైన ముదిరాజ్ సంఘానికి 3 లక్షల రూపాయలు మాదిగ సంఘానికి 3 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాలను మంగళవారం సంఘ సభ్యులకు అందజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు పెండం గణేష్ మాడవేణి నరేష్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్ జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమల వాసు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ బిజెపి సీనియర్ నాయకులు గందె నవీన్ ఇల్లుటపు రమేష్ గుద్దేటి రాజేందర్ జాగిలం భాస్కర్ జాగిలం శంకర్ ఉరుమళ్ళ శ్రీనివాస్ ఉరుమల్ల వెంకటి షోప్పరి రవి షోప్పరి శంకర్ జాకిలం వేణు కరుణాకర్ జాగిరం లక్ష్మీనర్సయ్య దొంతుల సత్తయ్య ఎల్లాల నారాయణ రెడ్డి నీలగిరి సాయికుమార్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా సంఘాల ప్రతినిధులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపేయాలి....

**-లగచెట్ల దాడిలో పాల్గొన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి...**
**-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలనుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని కోరుతూ కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారు పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడవేసి కుట్ర చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని అంబేద్కర్ బుద్ధి చెప్పాలని కోరుతున్నాం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది ఒకసారి ఫార్మా విలేజ్ అని మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని మాయమాటలు చెబుతూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదాని తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారన్నారు తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారని లాక్కోవాలని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా పాసవికంగా పేద రైతన్నలపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అంబేద్కర్ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను అణిచివేతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేస్తున్న థర్డ్ డిగ్రీ టార్చర్ ను అంబేద్కర్ దృష్టికి తీసుకొస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైల్లో పెట్టి రైతన్నల చేతులకు బేడిలు వేసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను పోలీసుల అణచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని అంబేద్కర్కి విజ్ఞప్తి చేస్తున్నాం లగచర్ల రైతన్నలపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమర అణచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేయించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సబుద్ధిని ప్రసాదించాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తోట నారాయణ నాగులపేట మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి నాయకులు ఫహీం బట్టు సునీల్ మొలుమూరి రాజమౌళి అతిక్ సురేందర్ పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య విద్యార్థులకు జోనల్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ విన్నర్ కప్



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరాం పుర కాలనిలో గల శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన 130మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం వారిచే నిర్వహించే ఫిట్ ఇండియా జోనల్ స్పోర్ట్స్ మీట్ పాల్గొని తమ సత్తా చాటారు ఇందులో గెలుపొందిన విద్యార్థులకు కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అన్నం అనిల్ స్థానిక వార్డు కౌన్సిలర్ వెోర్తాడ్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్ జిందం లక్మినారాయణ హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసి భవిష్యత్తు లో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రేణుక మాట్లాడుతూ చదువులోనే కాకుండా ఆటల్లోనూ రాణించాలన్నారు ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం రాజు కో ఆర్డినేటర్ నాగరాజ్ అకాడమిక్ డీన్ రాజశేఖర్ సి బ్యాచ్ ఇంఛార్జి అనిల్ పిఇటి లు ప్రణయ్ సాత్విక ఉపాధ్యాయిని ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జగ్గయ్యను పరామర్శించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ హరిజనవాడకు చెందిన చంద్రగిరి జగ్గయ్య భార్య చంద్రగిరి కమల గత కొద్ది రోజుల క్రితం మరణించాక మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూ

# బాధిత కుటుంబాన్ని పరామర్శ ఎర్రబెల్లి



రాయపర్తి డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి):మండలం శివరాంపురం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కడియం వెంకటయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రతి కార్యకర్త ను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని అన్నారు. వీరి వెంట మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, నాగపురి సోమన్న, చెడుపాక కుమారస్వామి, చెడుపాక యాకయ్య, చెడు పాక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సెలూన్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సురభి నవీన్



మేట్ పల్లి డిసెంబర్ 17 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు కిరణ్ నూతన సెలూన్ షాపును ఏర్పాటు చేయగా వాటి సెలూన్ షాపును ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బై లింగారెడ్డి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్ రెడ్డి భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల మండల కార్యదర్శి రాహుల్ గౌడ్ నాయకులు వల్లకొండ శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి వెంకటేష్ యాదవ్ గుంటుక నాగరాజు ప్రశాంత్ నీలగిరి సాయికుమార్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం అదే గ్రామానికి చెందిన 121వ బూత్ అధ్యక్షులు నగేష్ తల్లి కొద్ది రోజుల క్రితం మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణులు తుమ్మనపల్లి వెంకటరమణ కొద్ది రోజుల క్రితం మరణించడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు



జన్నారం,డిసెంబర్ 17(వుదయం విలేకరి) లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ జన్నారం మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు వారు జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి): చిట్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం,డైనింగ్ హాల్ లను, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం ను పరిశీలించి, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని, రోజు వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీ ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో కొంత స్థలం కాలిగా ఉందని అందులో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని చదును చెయ్యించాలని ప్రిన్సిపల్ కోరగా చదును చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు ఈ తనిఖీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన శతకత్రులకు సహాయక చర్యలు చేపట్టండి..

కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) దుబాయ్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టే చేతగాత్రులను త్వరగా ఇండియాకు రప్పించే విధంగా తగు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర మంత్రి జయశంకర్ కి లేఖ రాసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్



# అన్నం పెట్టే రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్‌దే

**–మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి): దేశానికి అన్నం పెట్టే రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్‌కే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులను రేవంత్ సర్కార్ నుంచి కాపాడాలని, రేవంత్ సర్కార్‌కు కనువిప్పు కల్గిగేలా చూడాలని కోరుతూ మంగళవారం మంథని పట్టణంలోని బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పగా రచించిన బారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహస్యం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతును రాజుగా చూసే ఈ దేశంలో రాష్ట్రంలో 35రోజులుగా బెయిల్ రాకుండా ఏదో సాకు పెడుతూ రైతులను జైల్లోపెట్టించారని, రైతుల చేతులకు బేడీలు వేసి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని సెక్షన్ 3ని అనుసరించి తెలంగాణ తెచ్చుకున్నామని, పదేళ్ల కాలంలో కేసీర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా వర్థిల్లారని, కానీ ఈనాడు అన్నం పెట్టే రైతులు 35రోజులుగా జైల్లో మగ్గుతున్నారని అన్నారు. వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న తమకు భూములే దిక్కు అని, భూములు లేకుండా బతుకలేమని లగచర్ల రైతులు తమ గోడు వెల్లబోసుకుంటున్నా వాళ్ల మాటలు వినకుండా భూసేకరణ చట్టం అమలుచేయకుండా రాత్రి సమయంలో తండాలపై సీఎం అన్న తిరుపతిరెడ్డి, ఆయన మాఫియా మిడుతల దండుల్లా పడి భూములు గుంజకున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి భూములు అవసరమైతే భూసేకరణ చట్టం ద్వారా సేకరణ చేయాలే కానీ ఇలా దౌర్జన్యాలు చేయడం ఎక్కడా చూడలేదన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను వంచించి మోసం చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఏ వర్గం ప్రశాంతంగా లేదని, ప్రశ్నిస్తే దాడులు, కేసుల బనాయిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు పోలీస్ వ్యవస్థ అంటేప్రజల్లో ఒక నమ్మకం ఉండేదని, కానీ ఈనాడు పోలీస్‌శాఖ సైతం అపహస్యంపాలవుతోందన్నారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ముఖ్యమంత్రి నిర్ణయాలతో దేశ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా లగచర్లలో కలెక్టర్‌ను నెట్టివేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కు కనువిప్పు కల్గి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి...

–జిల్లా ట్రెజరీ అధికారి సీహెచ్ సోఫియా
–టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు...
–86 మంది విశిష్ట పెన్షనర్లకు పురస్కారాలు...



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సీహెచ్ సోఫియా అన్నారు జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో మంగళవారం జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా సోఫియా విచ్చేశారు ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం 86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో సన్మానించారు పెన్షనర్లకు పొదుపు పథకాలపై ఐసిఐసిఎస్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య లు అవగాహన కల్పించారు ఈసందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ కనీస సదుపాయాలు లేని మారు మూల ప్రాంతాల్లో ఉద్యోగులు పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు ప్రస్తుతం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హరి ఆశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను సంఘ సభ్యులను అభినందించారు అనంతరం జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాడిన చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయమన్నారు అలాగే పెండింగ్ డిఏ లు విడుదల చేయాలని పీఆర్సి ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని తదితర ప్రధాన డిమాండ్ల తో పాటు కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో జిల్లా ఎటిఓ మధు కుమార్ ఎస్ టి ఓ గణేష్ అసిస్టెంట్ రవి జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ సహాయ అధ్యక్షులు పి హన్మంత రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వి ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ ధర్మపురి యూనిట్ అధ్యక్షులు కండ్లే గంగాధర్ కార్యదర్శి దుబ్బేశం మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు రాయికల్ అధ్యక్షులు వై వేణుగోపాల్ రావు మల్యాల అధ్యక్షులు యాకూబ్ కార్యదర్శి వీరారెడ్డి తొగిటి గంగాదర్ కె సుధాకర్ కరుణ విజయలక్ష్మి జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# పెన్షనర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసా నిచ్చింది...



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) పెన్షనర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 43 శాతం పెన్షన్ సవరణ చేసి భరోసా నిచ్చిందని మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు మంగళవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎస్టీఓ లావణ్య ల చేతుల మీదుగా 36 మంది పెన్షనర్లను సన్మానించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ కోశాధికారి లక్ష్మీ నారాయణ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుక గంగారాం తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయులను పరామర్శించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన పాత్రికేయులు వంగ ప్రభాకర్ రాజు ల తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో మంగళవారం వారి స్వగృహం బీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి...

**–జిల్లా విద్యాధికారి కె రాము**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కల్వగడ్డ తేదీ 17 12 2024 సోమవారం పాఠశాల కాంప్లెక్స్ స్థాయి మీటింగ్ సమావేశానికి జిల్లా విద్యాధికారి కె రాము సందర్శించారు ఈసమావేశంలో విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యా బలపడాలంటే ఉపాధ్యాయులు పిల్లల స్థాయిని గుర్తించి తగువిధంగా విద్యాబోధన జరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు యుపి లెవెల్ లో ఆంగ్ల ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా బోధన చేస్తూ అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు ఇట్టి సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అడ్డగట్ల శ్రీనివాస్ మండల విద్యాధికారి గంగుల నరేష్ ఏంఎన్ఓ మార్గం రాజేంద్రప్రసాద్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశం రిసోర్స్ పర్సన్స్ గా పాటిల్ ధరమ్ దీప్ శివప్రసాద్ మహేష్ దామోదర్ రణధీర్ హరినాథ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శన...

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) మంగళవారం రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా ఓపి సేవలు ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో ప్రసూతి సేవలను వైద్య సేవలను మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారు ఎంతమంది డెలివరీలు అయ్యారని ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో మండల ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ హాస్పిటల్ సూపరింటెంటెండ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# సాతారం ప్రైమరీ హెల్త్ సెంటర్ ఒక్కో భవనంకు 20 లక్షల రూపాయల మంజూరు

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి సాతారం ప్రైమరీ హెల్త్ సెంటర్ ఒక్కొ భవనంకు 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రెండు భవనాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం వేంపల్లి సాతారం గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణంలో ఉన్న పనులను మంగళవారం పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ త్వరితగతిన పనులను ఈ నెల రోజులోపల పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈకార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో ఎంపీడీవో ఈఈ పిఆర్ అబ్దుల్ రహమాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలన...

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం మల్లాపూర్ మండలంలో సాతారం గ్రామంలో పలు వార్డులో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు సాతారం గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెంట్లను ప్లాటును స్వయంగా పరిశీలించి కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు వేగవంతంగా చేయాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ హౌసింగ్ ఇఇ రాజేశ్వర్ ఈఈ పిఆర్ అబ్దుల్ రెహమన్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన కుమ్మరి సంఘం కమ్యూనిటీ హాలుకై ఎంపీ లాడ్స్ నిధుల మంజూరు...

కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 9వ వార్డులో శాలివాహన కుమ్మరి సంఘం కమ్యూనిటీ హాలుకై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ 2024–2025 ద్వారా మంజూరైన నిధుల ప్రోసిడింగ్ కాపీలను సంఘ సభ్యులకు అందజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈకార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తోపాటు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్ లు పెండెం గణేష్ మాడవేణి నరేష్ జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమల వాసు బీజేపీ ఏస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొరుపాక రమేష్ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ బీజేపీ సినియర్ నాయకులు గిన్నెల అశోక్ కోరుట్ల పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి చెట్లపేల్లి సాగర్ ఇబ్రహీంపట్నం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏస్ రణధీర్ రెడ్డి మేట్ పల్లి పట్టణ భారతీయ జనతా యువ మోర్చ కార్యదర్శి పి తిరుమల్ వడ్లకొండ శ్రీనివాస్ గుద్దేటి రాజేందర్ బీజేపీ బిజేవైఎం వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని జోగిన్ పెల్లి గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి స్వగృహంలో మంగళవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సతీమణి విజేత దంపతులు సతి సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు ఎడ్ల రమేష్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

